మామిడిపల్లి మూలవాగులో ఇసుక తరలిస్తున్న అధికార పార్టీ నాయకుల ట్రాక్టర్లు

అధికారుల అండ.. కాంగ్రెస్ నేతల దందా

- మామిడిపల్లిలో ఇసుక రవాణాకు నలుగురికే అనుమతి
- మండిపడుతున్న మిగిలిన ట్రాక్టర్ల యజమానులు

కోనరావుపేట, మార్చి 22: అధికార పార్టీ నాయకులు అధికారుల అండతో రెచ్చిపోతున్నారు. బడా నేతల పేరు చెప్పి అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ అందినంత సొమ్ము చేసుకుంటున్నారు. అడిగిన వారిపై ఇష్టమొచ్చినట్లు చేసుకోండని బెదిరింపులకు దిగుతున్నారు. కోనరావుపేట మండలం మామిడిపల్లిలో మూడు ట్రాక్టర్ యూనియన్లు ఉండగా 42 మంది ట్రాక్టర్ల యజమానులు సభ్యులుగా ఉన్నారు. గత సర్కారు హయాంలో వారానికి రెండు సార్లు ఇసుక రవాణాకు అనుమతి ఇచ్చేవారు. నిబంధనల ప్రకారం అందరి యజమానులకు అవకాశం కల్పించేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరే పెత్తనం చెలాయిస్తున్నారు. ఇష్టమొచ్చిన రోజుల్లో ఇసుకను తరలిస్తున్నారు. ఎవరైనా అడిగితే పర్మిషన్ ఉన్నదని బుకాయిస్తున్నారు. వీరి వ్యవహారశైలిపై మిగిలిన ట్రాక్టర్ల యజమానులు మండిపడుతున్నారు. అధికారులు వీరికి వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తున్నారు. రెండు మూడు నెలల కిందట డీడీలు కట్టినవారికి ఇసుక అనుమతి ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలకు మాత్రమే పర్మిషన్ ఇవ్వడంలో అంతర్యమేంటని అధికారులను నిలదీస్తున్నారు.

నలుగురికే ఇసుక పర్మిషన్..

గ్రామంలో నలుగురు కాంగ్రెస్ నేతలతో పాటు బావుసాయిపేటకు చెందిన మరో కాంగ్రెస్ నేతకు అధికారులు ఇసుక పర్మిషన్ ఇచ్చారు. దీంతో వారు శుక్రవారం రోజంతా ఇతర మండలాలకు ఇసుకను తరలించారు. మిగిలిన ట్రాక్టర్ యజమానులు గొడవకు దిగడంతో ఇవాళ్ల మాకు మాత్రమే అనుమతి ఉంది.. తర్వాత అందరికీ పర్మిషన్ ఇస్తారని సమాధానం ఇచ్చారు. ఈ విషయంపై మండల తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్ రావును వివరణ కోరగా ఆఫీసులో మ్యాన్‌పవర్ తక్కువగా ఉండడంతో నాలుగు ట్రాక్టర్లకే అనుమతి ఇచ్చామని చెప్పారు.

రాజన్న ఆలయ పరిసరాల్లోని కోడెమొక్కులు చెల్లించుకునే భక్తుల క్యూ కాంప్లెక్స్

శిథిలావస్థలో కోడెల క్యూ కాంప్లెక్స్

- పెచ్చులూడుతూ బలహీనంగా మారుతున్న పిల్లర్లు
- మరమ్మతులు చేయించాలంటున్న భక్తులు

కోడెల క్యూలో పెచ్చులూడుతున్న పిల్లర్లు



కోడెల క్యూ లైన్ పెచ్చులు ఊడి శిథిలావస్థకు చేరిన పరద గోడ

వేములవాడ, మార్చి 22: రాజన్న ఆలయంలోని కోడెల కాంప్లెక్స్ పిల్లర్లు పెచ్చులూడుతూ సలాకలు తేలి భక్తులను భయపెడుతున్నాయి. రాజన్న సన్నిధికి నిత్యం వేలాది మంది తరలివస్తుండగా రద్దీ రోజుల్లో భక్తులు కోడెలక్యూ ద్వారానే స్వామివారి సన్నిధికి చేరుకుంటారు. అయితే రాజన్న కోడెల క్యూ కాంప్లెక్స్ గుడిచెరువు పార్కింగ్ నుంచి ప్రారంభమై ఓపెన్ స్లాబ్ వరకు ఉంటుంది. దాదాపు 30 సంవత్సరాల క్రితం ఈ కాంప్లెక్స్ నిర్మించగా ప్రస్తుతం చెరువు భాగంలోని పిల్లర్లు పూర్తిగా చెడిపోతున్నాయి. కోడెల క్యూ కాంప్లెక్స్‌లోని మరుగుదొడ్ల నుంచి వస్తున్న నీరు తరచుగా కిందికి వస్తుండడంతో పిల్లర్లు కాస్త పెచ్చులూడి సలాకలు బయటపడ్డాయి. పరదా గోడ పూర్తిగా చెడిపోయి శిథిలావస్థ చేరుకుంది. రద్దీ సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా రాజన్న ఆలయ అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

పశువులకు గాలికుంటు టీకాలు

ఇల్లంతకుంట, మార్చి 22 : మండలంలోని వల్లంపట్ల గ్రామంలో పశువులకు శుక్రవారం గాలికుంటు వ్యాధి టీకాలను వేశామ ని పశువైద్యాధికారి సతీశ్ అన్నారు. గ్రామం లో దాదాపు 321 పశువులు ఉండగా 73 పశువులకు టీకాలు వేశామన్నారు. పశువులు పెంచుతున్న రైతులు తప్పకుండా గాలికుంటు వ్యాధి టీకాలను తమ పశువులకు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది శ్రీనివాస్, రంజాన్, రమేశ్‌తోపాటు రైతులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది ఏమనగా మా క్లైంట్ అయిన శ్రీ తిప్పని మధుకర్, తండ్రి పేరు: రాయమల్లు, వయస్సు: 36 సం॥లు, నివాసం: ఇంటి నం: 4-98, నాయక్ పల్లి, కనగర్తి గ్రామం, పెద్దపల్లి మండలము & జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను వారు శ్రీ తాళ్లూరి సత్యనారాయణ, తండ్రి పేరు: కీ.శే. వెంకట నర్సయ్య, నివాసం: అప్పన్నపేట్ గ్రామం, పెద్దపల్లి మండలము & జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను వారికి వీరి తల్లిదండ్రుల నుండి వారసత్వముగా సంక్రమించిన ఈ క్రింద షెడ్యూల్లో పేర్కొనబడిన ఆస్తిని కొనుగోలు చేయుటకు విక్రయ ఒప్పందం కుదుర్చుకొని కొంత డబ్బు బయనాగా చెల్లించినారు. వీరి సోదరుడు అయిన శ్రీ తాళ్లూరి శ్రీధర్ గారు నుండి హక్కు విడుదల దస్తావేజు నం: 1190/2024, SRO Peddapalli, తేది: 20-03-2024 ద్వారా సంపూర్ణ హక్కులు/యాజమాన్య హక్కులు కలిగి వున్నారు.

: షెడ్యూల్ ఆస్తి వివరములు :

అప్పన్నపేట్ గ్రామ రెవిన్యూ శివారు యందలి సర్వే నం. 774, లోని ప్లాటు నం. 217 (Part) మరియు 243 (Part), RCC House bearing No. 1-145/10, విస్తీర్ణము: 159.98 Sq.yds, ఇట్టి ఆస్తి/ప్లాట్‌కు హద్దులు: ఉత్తరము: ప్లాటు నం. 218 మరియు 242, దక్షణము: నం. 216 మరియు 244, తూర్పు: 33' ఫీట్ల జి.పి. రోడ్ మరియు చిలుకూరి రాజయ్య ప్లాటు నం. 243 (Part), పడమర: చంద్ర మోహన్ ప్లాటు నం. 217 (Part)

కావున ఇట్టి విక్రయ ఒప్పందం పైన ఎవరికైనా హక్కులు గాని, అభ్యంతరములు గాని వున్న యెడల సంబంధిత పత్రములతో/ ఆధారములతో ఈ క్రింద చిరునామాలో గల వారికి (07) రోజులలో సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లైంట్ మిగితా విక్రయ డబ్బులు చెల్లించి తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు, గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు చెల్లనేరవు.

Date: 23-03-2024 Place: Peddapalli

ఇట్లు: Sd/- అమిరిశెట్టి కృష్ణ, న్యాయవాది
ఇ.నెం. 4-3-213/B/1, పెద్దపల్లి పట్టణము మరియు జిల్లా.
Cell: 98851 28854, 98493 76681.

పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి

కలెక్టరేట్, మార్చి 22 : ఎల్లారెడ్డిపేట మండలం గుంటపల్లిచెరువు తండా గ్రామ పంచాయతీ కార్యదర్శి పందిల్ల రాజును సస్పెండ్ చేస్తూ కలెక్టర్ అనురాగ్ జయంతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ముందస్తు అనుమతి లేకుండా ఫిబ్రవరి 9న విధులకు గైర్హాజరవుతున్నారని, ఈవిషయంలో మెమో జారీచేసినా సదరు ఉద్యోగి మెమో తీసుకోవడానికి కార్యాలయానికి రాకపోవడంతో కలెక్టర్‌కు నివేదిక పంపారు. ఈ మేరకు సీసీఏ నియమాల్లోని నిబంధన 8 ప్రకారం పందిల్ల రాజును కలెక్టర్ విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య వెల్లడించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చందుర్తి, మార్చి 22: మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దొబ్బల శంకర్, పాక నాటి చంద్రయ్య కుటుంబాలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట జడ్పీటీసీ నాగం కుమార్, ఎంపీటీసీ మ్యాకల గణేశ్, మండలాధ్యక్షుడు చింతపంటి రామస్వామి, బొజ్జ మల్లేశం, నాయకులు నక్క గంగాధర్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఎల్లారెడ్డిపేట, మార్చి 22: రాజన్నపేటలో అంబేద్కర్ సంఘాలు, గ్రామపెద్దల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన సభావేదికపై ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడ మాజీ సర్పంచ్ ముక్క శంకర్, గ్రామస్తులు ఉన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

ఇల్లంతకుంట, మార్చి 22 : మండలంలోని అనంతగిరి గ్రామంలో గల ముత్యాల పోచమ్మ ఆలయ హుండీని శుక్రవారం లెక్కించామని ఆలయ అధికారి మారితి రావు తెలిపారు. రూ.6.64 లక్షలు, 250 గ్రాములు వెండి, 18 గ్రాముల బంగారు ఆభరణాలు వచ్చాయన్నారు. గ్రామస్తుల సమక్షంలో ఈ హుండీని లెక్కించామన్నారు.

శాలివాహన చక్రవర్తి జయంత్యుత్సవం

ముస్తాబాద్, మార్చి 22: మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంత్యుత్సవాలు వైభవంగా నిర్వహించారు. ముస్తాబాద్‌లో శుక్రవారం కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో మొట్టమొదటి తెలుగు చక్రవర్తిగా గౌతమి పుత్ర శాతకర్ణిగా ప్రసిద్ధి చెందిన శాలివాహన చక్రవర్తి చిత్రపటం ఏర్పాటు చేసి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుల వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుమ్మర్ల కోసం ప్రభుత్వం చేయూతనివ్వాలని, చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. కుమ్మర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

తెలంగాణ చౌక్, మార్చి 22: ప్రతి ఒక్క వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపాలని ట్రాఫిక్ ఎస్ఐ రమేశ్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. నియమనిబంధనలపై అవగాహన కల్పించి, మాట్లాడారు. మద్యం తాగి వాహనం నడుపడ, ర్యాష్ డ్రైవింగ్, రాంగ్ రూట్లపై అవగాహనా రాహిత్యంలో వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదుకు తెచ్చుకోవద్దని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, SOMA TRIVENI (Old Name), W/o. Late. KONDLA RAMESH, R/o. H.No. 2-2-47, Main Road, Jammikunta, Karimnagar Dist., T.S.- 505122, have Changed My Name as KONDLA THRIVENI (New Name).
NTW-0366

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

- మల్క సంస్థ నిర్వాహకురాలు ఉజ్రమ్మ

మల్క సంస్థ నిర్వాహకురాలు ఉజ్రమ్మ, టీం సభ్యులను సన్మానిస్తున్న పద్మశాలీ సంఘం నేతలు

సిరిసిల్ల రూరల్, మార్చి 22: చేనేత వృత్తిలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మల్క స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు ఉజ్రమ్మ సూచించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో చేనేత సహకార సంఘాలు, కార్మికులతో సమావేశం నిర్వహించారు. మల్క అంటే సేంద్రియ పద్ధతిలో దేసీ కాటన్ పండించే రైతులతో కలిసి పనిచేయడమని, సహజ సిద్ధమైన రంగులద్ది, చేనేత కళాకారులతో కలిసి క్లాత్ తయారు చేస్తామని తెలిపారు. మల్క దారం మిగితా అన్ని దారాల కంటే భిన్నంగా ఉంటుందన్నారు. కొంతకాలంగా మల్క వీవర్స్ చేనేతలో మల్క దారంతో టై, డై ఇక్కత్, కొత్త డిజైన్స్ నేయడం వంటి కొత్త రకాలు నేర్చుకున్నారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా చేయడం లేదని, మొదటిసారి ఇక్కడే చేస్తున్నామన్నారు. శిక్షణ అందించామని, వారికి ప్రోత్సాహకరంగా సన్మానంతోపాటు సర్టిఫికెట్ ఇచ్చి అభినందించామని తెలిపారు. అనంతరం మల్క నిర్వాహకురాలు ఉజ్రమ్మను పద్మశాలీ సంఘ నేతలు సన్మానించారు. శిక్షణ పొందిన చేనేత కార్మికులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘ అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, సామల రమేశ్, మోర శ్రీహరి, చేనేత కార్మికులు, మహిళా కార్మికులు, సొసైటీ సభ్యులు ఉన్నారు.

ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్ మహాజన్

తెలంగాణ చౌక్, మార్చి 22 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టిసారించి, కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో లోక్‌సభ ఎన్నికలు పురస్కరించుకొని పోలీస్ అధికారుల విధి విధానాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు ప్రతి అధికారి ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని సూచించారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు కృషి చేయాలన్నారు. పోలింగ్ రోజుల్లో పోలీస్ సిబ్బంది నిర్వహించాల్సిన విధులపై అవగాహన కల్పించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ, వారి జాబితాను సిద్ధం చేసుకొని కౌన్సిలింగ్ నిర్వహించి సంబంధిత అధికారులు ఎదుట బైండోవర్ చేయాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల నాయకులు, యువత సోషల్ మీడియా వినియోగం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సోషల్ మీడియాపై జిల్లా పోలీస్‌శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని సూచించారు. ఇక్కడ అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

మహిళ దారుణ హత్య

- బిహార్ కార్మికులు అద్దెకు ఉన్న ఇంట్లో ఘాతుకం
- లైంగికదాడి చేసి.. హతమార్చిన దుండగులు!
- సిరిసిల్ల పట్టణం అనంత్ నగర్‌లో దారుణ ఘటన
- బిహార్ కార్మికుల పనేనని అనుమానం

తెలంగాణ చౌక్, మార్చి22: రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలో దారుణం జరిగింది. పట్టణంలోని అనంత్‌నగర్‌లో బిహారి కార్మికులు అద్దెకుంటున్న ఓ ఇంటిలో ఒక మహిళ హత్యకు గురైన ఘటన వెలుగుచూసింది. దుండగులు మహిళపై లైంగికదాడి చేసి హతమార్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. బిహారీ కార్మికులు కనిపించకపోవడంతో వారే ఈ దారుణానికి ఒడిగట్టారని అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..వేములవాడ మండలం కొడిముంజకు చెందిన అనుకుంట్ల రమ(41) భర్త మూడేండ్ల క్రితం అనారోగ్యంతో మరణించాడు. వీరికి ముగ్గురు కూతుళ్లు ఉండగా ఇద్దరి పెండ్లిళ్లు చేసింది. గ్రామంలో చిన్న కూతురితో కలిసి ఉంటున్నది. సిరిసిల్లలో అడ్డాకూలీగా పనిచేస్తూ బతుకు వెళ్లదీస్తున్నది. ప్రతిరోజూ ఉదయం సిరిసిల్లకు వచ్చి పనిముగియగానే గ్రామానికి వెళ్లిపోయేది. ఇదిలా ఉండగా అనంత్‌నగర్‌లో బిహారి కార్మికులు అద్దెకు ఉన్న ఇంటి నుంచి దుర్వాసన రావడంతో ఇంటి ఓనర్ శుక్రవారం తలుపులు తెరిచి చూశారు. ఓ మహిళ రక్తపు మడుగులో నిర్జీవిగా పడి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరిస్తుండగా ఆధార్ కార్డు దొరికింది. ఇందులోని వివరాల ఆధారంగా హత్యకు గురైంది రమ అని నిర్ధారించారు. వెంటనే ఆమె కూతురు, బంధువులకు సమాచారం అందించారు. మహిళ తలపై బలమైన గాయంతో రక్తంపు మడుగులో ఉండడం, శరీరం పూర్తిగా ఊబ్బి ఉండడం చూసిన పోలీసులు ఈ ఘటన మూడు నాలుగు రోజుల కిత్రం జరిగినదిగా భావిస్తున్నారు. అద్దెకు తీసుకున్న కార్మికులు కనిపించకపోవడంతో వారే హత్యచేసి ఉంటారని ప్రాథమికంగా అంచనా కొచ్చారు. అలాగే హత్య జరిగిన గదిలో మద్యం సీసాలు, మృతదేహం నగ్నంగా ఉండడంతో లైంగిక దాడి చేసి హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై వివిధ కోణాలల్లో దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ రఘుపతి తెలిపారు. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

చోరీకి పాల్పడిన నగదు స్వాధీనం

చందుర్తి మార్చి 22 : మండలంలోని ఎన్గల్ గ్రామంలో నెలరోజుల క్రితం ఒకరి ఇంట్లో చోరీకి పాల్పడి అపహరించిన నగదును ఓ దొంగ వద్ద స్వాధీనం చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్గల్‌కు చెందిన కాతుబండ రాజు ఇంట్లో నెలరోజుల క్రితం చోరీ జరుగగా, అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టామన్నారు. గ్రామంలో శుక్రవారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా సంచరిస్తూ పోలీసులను చూసి పారిపోతున్న గ్రామానికి చెందిన బోరుగాయ అజయ్‌ని పట్టుకొని విచారించామన్నారు. నెలరోజుల క్రితం రాజు ఇంట్లో నగదు దొంగతనం చేసినట్టు ఆ డబ్బును ఇంట్లోనే భద్రపరచినట్లు చెప్పాడని పేర్కొన్నారు. ఇద్దరి పంచుల సమక్షంలో రూ.1.36 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చోరీకి పాల్పడిన అజయ్‌ను వేములవాడ కోర్టులో హాజరుపరిచి రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులు పోటీతత్వం పెంపొందించుకోవాలి

తెలంగాణ చౌక్, మార్చి 22: విద్యార్థులు చిన్నప్పటి నుంచే పోటీతత్వం పెంపొందించుకొని భవిష్యత్తులో రాణించాలని డీఈవో రమేశ్‌కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం భాగ్యరేఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు డిజిటల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గణితం, సైన్స్, జనరల్ నాలెడ్జ్ సంబంధిత అంశాలపై పోటీలు నిర్వహించారు. కాగా ఈ పోటీలకు పట్టణంలోని ఆరు పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, ఇందులో ఉత్తమ ప్రతిభ చూపిన మొదటి మూడు స్థానాల విద్యార్థులకు నగదు బహుమతి ప్రదానం చేశారు. ఇక్కడ ఎంఈవో రఘుపతి, హెచ్ఎంలు భాగ్యరేఖ, మోతీలాల్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, పరమేశ్, లచ్చయ్య, రాజశేఖర్, భారతి, వెంకన్న, రజిత, హరిప్రసాద్ ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

వేములవాడ, మార్చి 22: వేములవాడ పట్టణంలో ముద్రకోల శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా రాష్ట్ర పూసల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముద్రకోళ వెంకటేశం మాట్లాడుతూ, శ్రీనివాస్ కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నందున తమ వంతుగా పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పూసల సంక్షేమ సమితి నాయకులు గుడ్ల సమ్మయ్య, లక్ష్మణ్, దుర్గేశం నారాయణ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఎల్లారెడ్డిపేట, మార్చి 22: మండల కేంద్రానికి చెందిన చందుపట్ల లక్ష్మారెడ్డి (50) బొప్పాపూర్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో శుక్రవారం మృతి చెందాడు. లక్ష్మారెడ్డి తన భార్య రేణుకతో పాటు మరో చిన్నారితో కలిసి పదిరలో జరిగిన శుభకార్యానికి హాజరై తిరిగి సముద్రలింగాపూర్ వెళ్లేందుకు బయలు దేరాడు. ఈ క్రమంలో గొల్లపల్లి శివారులోని రాచర్ల జూనియర్ కళాశాల వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య రేణుక, మరో చిన్నారికి స్వల్పగాయాలు కాగా, చికిత్స కోసం సిరిసిల్లకు తరలించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.

బతుకంతా ఒంటరై.. 'ఆఖిరి'కి ఊరంతా చుట్టమై

- అనారోగ్యంతో కన్నుమూసిన అనాథ
- చందాలతో అంత్యక్రియలు చేసేందుకు సిద్ధపడ్డ గ్రామస్తులు
- కొడుకు రావడంతో వెనుకడుగు..
- గుండారంలో మానవీయ ఘటన

ఎల్లారెడ్డిపేట, మార్చి 22: కడదాకా తోడుండాల్సిన భార్య 35 ఏండ్ల క్రితం మరణించింది. ఉన్నొక్క కొడుకునూ ఇల్లరికం పంపాడు. నాటి నుంచి ఊరి పాఠశాలలో మధ్యాహ్న భోజనం తింటూ రాత్రయిన తర్వాత అక్కడే నిద్రించేవాడు. ఇన్నాళ్తూ తన బతుకుకు భరోసానిచ్చిన స్కూల్ ముందరే శుక్రవారం కన్నుమూశాడు. గ్రామస్తులు నగదు పోగుచేసి అంత్యక్రియలు చేసేందుకు సిద్ధపడగా కొడుకే దహన సంస్కారాలు చేశాడు.. వివరాలు.. ఎల్లారెడ్డిపేట మండలం గుండారం గ్రామానికి చెందిన తేలు కిష్టయ్య(55) భార్య లక్ష్మి 35 ఏండ్ల క్రితం మరణించింది. అతడి కొడుకు శ్రీనివాస్‌ను చిన్ననాడే గంభీరావుపేట మండలం ముచ్చర్లకు ఇల్లరికం పంపాడు. అప్పటి నుంచి ఊరిలోనే భిక్షాటన చేస్తూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిని రాత్రి కోసం ఆహారం తీసుకుని అక్కడే నిద్రపోయేది. పలుమార్లు కొడుకు శ్రీనివాస్ తనతో తీసుకెళ్లేందుకు యత్నించినా పుట్టిన ఊరును విడిచివెళ్లలేదు. గ్రామంలో భిక్షాటన చేస్తూ అందరితో తలలో నాలుకలా ఉండేది. భిక్షాటన చేయగా వచ్చిన రూ.10 వేల నగదును గతేడాది తనకు ఆశ్రయమిచ్చిన స్కూల్‌కు వితరణ చేశాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇన్నేండ్లు కూడు, నీడనిచ్చిన పాఠశాల ముందే మరణించాడు. విగతజీవిగా పడి ఉన్న కిష్టయ్య మృతదేహంపై గొడుగును ఉంచారు. గ్రామస్తులు చందాలు పొగుచేసుకొని అంత్యక్రియలు చేసేందుకు సిద్ధపడ్డారు. కొడుకు శ్రీనివాస్‌కు సమాచారం అందించగా ఆయన గ్రామానికి చేరుకున్నాడు. తండ్రి మృతదేహాన్ని తాను ఇల్లరికం ఉంటున్న ముచ్చర్లకు తరలించి అంత్యక్రియలు చేశాడు. కాగా, పలువురు గ్రామస్తులు సైతం అంత్యక్రియల్లో పాల్గొని కంటతడి పెట్టారు.

ఇసుకరీచ్ అనుమతులు నిలిపివేయాలని వినతి

వేములవాడ రూరల్, మార్చి 22: వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామంలోని మూలవాగులో ఇచ్చిన ఇసుకరీచ్ అనుమతులను నిలిపివేయాలని కోరుతూ గ్రామస్తులు తహసీల్దార్ సుజాతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, మూలవాగులో నిర్మించిన చెక్ డ్యాంతో గ్రామానికి తీవ్ర నష్టం జరిగిందని, మళ్లీ అక్కడే ఇసుక రీచ్‌కు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. ఇసుకరీచ్ వల్ల వానకాలంలో వరదనీరు గ్రామంలోకి వచ్చే ప్రమాదం ఉందని, వెంటనే ఇచ్చిన అనుమతులను నిలిపివేయాలని కోరారు. అలాగే మూలవాగు ఒడ్డున సేఫ్టీవాల్‌ను నిర్మించాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లేశంతోపాటు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై ఒక్కరోజు శిక్షణ

కలెక్టరేట్, మార్చి 22 : జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు ఆదేశానుసారం కీటక జనిత వ్యాధుల నివారణపై జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల కార్యకర్తలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని వైద్యారోగ్య శాఖ కార్యాలయంలోని హాలులో పీహెచ్‌సీ కార్యకర్తలకు ప్రోగ్రాం అధికారి, డీడీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీరాములు ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాములు మాట్లాడుతూ, కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా, ఎంఎఆర్ఐవైయూ జపనీస్ ఇన్‌సెఫిలిటీస్ వ్యాధులను ఎలా అరికట్టాలనే విషయంపై రీఫ్రెషర్ ట్రైనింగ్ ద్వారా కార్యకర్తలకు క్లుప్తంగా వివరించారు. నేషనల్ సెంటర్ ఫర్ వెక్టర్ బార్న్ డిసీజెస్ కంట్రోల్ (ఎన్‌సీవీబీడీసీ) కార్యక్రమంలో భాగంగా కీటకజనిత వ్యాధుల నివారణపై శిక్షణను అందించామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, డాక్టర్ నయీమ్‌జాన్, లింగం, మోహన్, రా